# భైరవి రాగము - ఆదితాళము

కరుణించు గైకొనుమా! తరుణేందుశేఖరీ

వరదాయినీ! భవానీ! గిరిజా! యీహారతీ కరు||

ఎడలేని ప్రేమమున నడరుచుభక్తుల

గడలుకొనంగనేలునీ కడగంటిచూపుల కరు||

సతతప్రమోదరూపా వితతదయామయా

నతిసల్పెదన్ సదాస న్నుతపాదపంకజా కరు||

వరములొసంగిప్రోవ నరయేటికేయిటు

నరసాంబికాశ్రితావనీ పరమాదరంబున కరు||

ఈ హారతి శ్రీమతి పులుగుర్త లక్ష్మీనరసమాంబగారిచే 1909లో రచింపబడిన మంగళహారతుల శతకము అనే పుస్తకములో నుంచి గ్రహించబడినది. వారికి కానీ , వారి కుటుంబ సభ్యులకు కానీ అభ్యంతరం లేని యెడల త్వరలో ఆ శతకం మొత్తం మీ ముందుకు తీసుకుని రాగలను అనే ఆశతో.

Keywords: mangaLa hAratula Satakamu, SrImati pulugurta lakshmI narasamAmba, mangaLa haarati, mangaLa Arati, telugu lO mangaLa hArathi Satakamu